17వ సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,13 జూన్ 2024

చంద్రబాబు ప్రమాణస్వీకారాన్ని వీక్షించిన మహిళలు

ఏలూరు,మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకరణ వేడుకను ప్రజలు తిలకించడానికి ఏలూరు నగరంలో స్థానిక ఇండోర్ స్టేడియం,పేరయ్యకోనేరు లోని రామకోటిలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని పలువురు నగర ప్రజలు వీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకరణ మహోత్సవాన్ని ఏలూరు నగరంలో ఎల్ఇడి స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసార కార్యక్రమానికి అత్యధికంగా మహిళలు హాజరయ్యారు.

రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన

కొలుసు పార్థసారథి

నూజివీడు,మేజర్న్యూస్ :రాష్ట్ర మంత్రిగా కొలుసు పార్థసారథి బుధవారంప్రమాణస్వీకారం చేశారు. వీరు 18 ఏప్రిల్, 1965లో కృష్ణాజిల్లా మొవ్వ సమీపంలోని కరకంపాడు గ్రామంలో జన్మించారు బి.టెక్ చదివిన కొలుసు పార్థసారథి రాజకీయ నేపద్యం ఉన్న కుటుంబం. ఆయన తండ్రి కొలుసు పెద రెడ్డియ్య మచిలీపట్నం పార్లమెంట్ నుంచి రెండు సార్లు యంపిగా ఎన్నికయ్యారు.తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చిన కొలుసు పార్థసారథి2004,2009,2019లోమూడు పర్యాయాలు ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ఎన్నికయ్యారు. 2004లో మొదటి సారిగా ఉయ్యూరు నియోజకవర్గం నుండి,2009,2019లోపెనమలూరు నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. 2024లో నూజివీడు నియోజకవర్గం నుండి శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. 2009 నుండి 2010 వరకు పశు సంవర్ధక శాఖ మంత్రిగా, 2010నుండి 2014 వరకు విద్యాశాఖా మంత్రిగా వ్యవహరించారు. ఎన్నికలకు ముందు ఆయన వైఎస్ఆర్సిపి పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశంలోచేరి నూజివీడు

అసెంబ్లీ నియోజకవర్గం నుండిపోటీ చేసి విజయం సాధించారు.నారాచంద్రబాబునాయుడు మంత్రి వర్గంలో బుధవారం మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.గురువారంఆయనకు ఏశాఖ కేటాయించేది వెల్లడి కానుంది.

హ్యాట్రిక్ సాధించిన డాక్టర్ నిమ్మలకు

రాష్ట్ర మంత్రి పదవి

పాలకొల్లు,మేజర్న్యూస్: పాలకొల్లు శాసనసభ్యులు డాక్టర్ నిమ్మలరామానాయుడుకుఅందరూ ఊహించిన విధంగానే రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం లభించింది. వరుసగా మూడుసార్లు పాలకొల్లు ఎమ్మెల్యేగా గెలిచి, హ్యాట్రిక్సాధించిన ఆయనకు బుధవారం చంద్రబాబు నాయుడుమంత్రి వర్గంలోసముచితస్థానం లభించింది. నిరంతరం ప్రజల్లో మమేకమై, ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడేవారుగత ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకుడిగా అటుఅసెంబ్లీలోనూ, నియోజక వర్గంలోనూ వినూత్నంగా నిరసన తెలిపి, సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారు. సైకిల్ పై ఇంటింటికి తిరిగి న్యూస్ పేపర్ వేసేవారు. పెన్షన్ రాలేదని ఒక వృద్ధుడు ఇబ్బంది పడుతుంటే స్వయంగా బ్యాంకుకు తీసుకువెళ్లి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేశారు. బురద లో నడుస్తూ, పొలంలో నీళ్లల్లో దిగుతూ,కరోనా సమయంలోప్రజలనుఆదుకుంటూఎన్నెన్నో కార్యక్రమాలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ టిడ్కో గృహవాసుల సమస్యలపై నిరంతరం పోరాడారు. అసెంబ్లీలో కూడా ప్రజా సమస్యలపై అనర్గళంగా

ప్రసంగించేవారు.తెలుగుదేశం పార్టీ సమావేశాల్లో కూడాపలు సమస్యలపై మాట్లాడేవారు. ప్రతిరోజు ప్రజాకార్యక్రమాలలో నిలిచేడాక్టర్నిమ్మల రామా నాయుడుకు మంత్రివర్గంలో స్థానం లభించడం పట్ల నియోజకవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా గురువారం ఆయనకు ఏ శాఖ ఇచ్చేది వెల్లడి కానుంది.

జిల్లా కలెక్టర్తో కేంద్ర ప్రభుత్వ సభ్యుల భేటీ

ఏలూరు,మేజర్న్యూస్ : ప్రధాన మంత్రి అవార్డులు 2023 ఎంపిక కోసం జిల్లాలో పర్యటించిన కేంద్ర ప్రభుత్వ సభ్యులు బుధవారం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బృందం సభ్యులైన భూపేంద్రసింగ్, శ్రీవత్సలకు పూలమొక్కలు అందించి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న ప్రధాన మంత్రి అవాస్ యోజన, మిషన్ ఇంద్రధనుష్, పిఎం స్వానిధి, పిఎం విశ్వకర్మయోజన, పిఎం ముద్రయోజన, హర్ గర్ జల్ యోజన, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన, ప్రధాన మంత్రి పోషణ యోజన, సంబంధించిన వివరాలను వారికి అందించారు.

రాష్ట్రంలో మరో నవ శకానికి నాంది

సీఎంకు, మంత్రులకు శుభాకాంక్షలు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

పెదవేగి,మేజర్న్యూస్: 4వ సారిముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిననారాచంద్రబాబు నాయుడు , క్యాబినెట్ మంత్రులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు.గత 5 ఏళ్లుగా విద్వంసం, అరాచకం తప్ప అభివృద్ధి, సుపరి పాలన అంటే అర్థం కూడా తెలియని వైసిపి పాలనలో విసిగి పోయిన ప్రజలు చంద్రబాబు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చూసి పులకించిపోయారనీ అన్నారు.ఇది రాష్ట్రంలోనే ఒక గొప్ప పండుగ రోజులా ప్రజలంతా భావించారనీ, సుదీర్ఘ అనుభవం కలిగిన నారా చంద్రబాబు నాయుడు , జన సేన అధినేత పవన్ కళ్యాణ్, బిజెపి ఉమ్మడి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని, రాష్ట్రంలో విద్యా వైద్య ఉపాధి ప్రమాణాలు మరింతగా మెరుగు పడనున్నాయని ప్రభాకర్ తెలిపారు..ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర క్యాబినెట్ లో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన పవన్ కల్యాణ్, నారా లోకేష్ సహా ఇతర మంత్రులకు చింతమనేని ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

నరసాపురంబస్టాండ్లో ప్రమాణస్వీకారం వీక్షించిన ప్రజలు

నరసాపురం, మేజర్న్యూస్ : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఇతర మంత్రివర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రజలంతా వీక్షించాలనిఅనేక పట్టణాలలో, గ్రామ సచివాలయాల సమీపంలో ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగాపట్టణంలోని బస్టాండ్ లో 24-10 సైజు గల ఎల్ఈడి తెరను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుండి ప్రమాణ స్వీకార ప్రాంతంలో జరిగే కార్యక్రమాలను లైవ్ లో ప్రచారం చేశారు. ప్రయాణికులు, పట్టణ ప్రజలు, వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజానీకంఈ కార్యక్రమాన్ని వీక్షించారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్కమిషనర్డాక్టర్ కే వెంకటేశ్వర రావు ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ కార్యక్రమాన్ని చూసేందుకు పెద్ద ఎత్తున జనంబస్టాండ్ చేరుకున్నారు. ప్రయాణికులకు, బస్సులు బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను మున్సిపల్ అధికారులు చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలుమేరకుఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

కొప్పర్రులో త్రాగునీటి కోసం ఆందోళన

నరసాపురం రూరల్,మేజర్న్యూస్ :ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కొప్పరు గ్రామపంచాయతీ పెదపేట సమీపంలోని ముప్పిరి వారి మెరక కలుషిత నీరు పై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానికుల నిరసన తెలియజేశారు.ఈ సంధర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ కొన్ని నెలలుగా గ్రామంలో త్రాగునీరు సమస్య ఉందని ,సమస్య వెంటనే పరిష్కరించాలన్నారు.పైపులు ద్వారా త్రాగునీరు రావడం లేదని దుర్వాసన తో మురుగు నీరు వస్తుందన్నారు. ఈ నీళ్లు త్రాగడానికి కాదు కనీసము వాడటానికి కూడా పని చేయవన్నారు. ఈ నీరు త్రాగి ప్రజలు రోగాలు బారిన పడుతున్నారన్నారు.వెంటనే అధికారులు స్పందించి కుళాయి చెరువులో ఫిల్టర్ బెడ్ లు మరమ్మతులు చేపట్టి, నీటిని క్లోరినేషన్ చేసి స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందివాలన్నారు. మరమ్మత్తులకు గురైన పైపులను సరి చేయాలని , ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పిరి శ్యామల, అన్నపూర్ణ, పద్మ.మణి, పి.మేరీ, ముప్పిరి ప్రకాష్ రావుపాల్గొన్నారు.

స్టోరేజ్ ట్యాంక్లో నీరు విడుదల చేసిన చైర్ పర్సన్

నరసాపురం,మేజర్న్యూస్ : పుంపాలక సంఘంపరిధిలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును తక్షణం పూర్తి స్థాయిలో మంచి నీరును మోటార్లు తో నింపాలని నీటి మట్టం స్థాయి పూర్తిగా నింపి పట్టణం ప్రజల దాహార్తిని తీర్చాటానికి తగినముందస్తు ప్రణాళికలను రూపొందించు కోవాలని మునిసిపల్ చైర్పర్సన్బర్రి శ్రీవెంకటరమణ ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించా రు.బుధ వారంనిడదవోలు – మొగల్తూరు కెనాల్లో కొత్త నీటిని వదిలిన సందర్భంగా రా వాటర్ పంపు హౌస్ నుండి నీటిని మోటార్లు ద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను నింపేందుకు చైర్ పర్సన్ మోటర్ స్విచ్ఆన్ చేసి ప్రత్యేక పూజ చేశారు.
ఈకార్యక్రమంలో ,మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వై. సునీల్ కుమార్ వాటర్ వర్క్ సిబ్బంది పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

భీమవరం,మేజర్న్యూస్ : బడిలోనే భవిష్యత్తు ఉంటుందని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకుఅందరూ కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. బుధవారం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా భీమవరం ప్రకాశం చౌక్ నందు జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ సుమిత్కుమార్ ప్రారంభిం చారు. ర్యాలీ ప్రకాశం చౌక్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు బాల కార్మిక వ్యతిరేక నినాదాలతో ప్రజలకు అవగాహన కలిగిస్తూ కొనసాగడమైనది.తొలుత బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూబాలలు బడికి వెళ్తేనే భవిష్యత్తు ఉంటుందని, బాలలు పనికి కాకుండా బడిలో ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. 14సంవత్సరాలలోపు పిల్లలు కచ్చితంగా స్కూల్లోగాని, అంగన్వాడిలో గాని మాత్రమే ఉండా లన్నారు.ఇళ్లల్లో, ఫ్యాక్టరీలు,షాప్స్ ,హోటల్స్ తదితర ప్రదేశాల్లో పనిచేస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే కార్మిక శాఖకు తెలియజేయాలన్నారు.తనిఖీలలోగుర్తించినబాల కార్మికులను పనిలో పెట్టుకునే యాజమాన్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కార్మిక, రెవెన్యూ, అంగన్వాడి,స్త్రీశిశుసంక్షేమం, బీసీవెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్,పోలీస్, తదితరశాఖల ఆధ్వర్యంలో ఒకటీంను ఏర్పాటుచేసి మూడు రోజులు పాటు ఒక్కొక్క మండలంలో వున్న ఫ్యాక్టరీలను, ఇటుక బట్టేలను, షాపులను,హోటళ్లను తనిఖీచేసి బాలకార్మికులను గుర్తిస్తేఅవగాహన కల్పించడంతో పాటు,బడిలో చర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీని కొరకు రానున్న రెండునెలల కాలానికి

కార్యాచరణ రూపొందించడం జరిగింది అన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో బాగంగా ప్రధానంగా పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్స్పై దృష్టి సారించడం జరిగిందన్నారు.

పిల్లలు బడికి వెళ్లే పరిస్థితులు అన్ని ఉన్నాయని ఎట్టి పరిస్థితుల్లో బడిబయట పిల్లలు ఉండేందుకు ఎంతమాత్రంఅవకాశంలేదన్నారు. చిన్నతనంలో సంపాదనకు అలవాటు చేస్తేఆపిల్లలుపలు దురాలవాట్లకు పాల్పడే అవకాశం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని కె.శోభ రాణి, మున్సిపల్ కమిషనర్ శ్యామల, దిశా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ శ్రీ లక్ష్మి, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ సిహెచ్ రంగ సాయి, భీమవరం మండల న్యాయ సేవాధికార సంస్థ, విద్యాశాఖ అధికారులు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, భీమవరం ఆదిత్య డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్, తదితరులు పాల్గొన్నారు.

దాడులపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్పందించాలి

మాజీ డిప్యూటీ సీఎం కొట్టు డిమాండ్

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్ : ఎన్నికల ఫలితాలు అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్గా చేసుకుని జరుగుతున్న దాడులపై చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్లు స్పందించాలని మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్పందించకపోతే వారి ప్రోత్సాహంతోనే ఈదాడులు జరుగుతున్నట్లు భావించాల్సి వస్తుంది అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని తాడేపల్లిగూడెం మండలం మాధవరం, జగన్నాధపురం గ్రామాలలో బుధవారం ఆయన పర్యటించారు.ఎన్నికల ఫలితాలు అనంతరం జగన్నాధపురంలో గ్రామ సచివాలయం శంకుస్థాపన, ప్రారంభోత్సవం శిలాఫలకాలను టిడిపి, జనసేన పార్టీలకు చెందిన కొందరు ధ్వంసం చేశారు.వీటిని ఆయనపరిశీలించారు.మాధవరంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తకు చెందిన సుమారు6లక్షలరూపాయలు విలువైన గడ్డివామును గుర్తు తెలియని వ్యక్తులుదగ్ధంచేశారు.ఈదురాగతానికి కూడా టిడిపి, జనసేన కార్యకర్తలే పాల్పడ్డారని వైసీపీ ఆరోపిస్తోంది. దగ్ధమైన గడ్డి వాములను పరిశీలించి బాధితుడైన వైసీపీ కార్యకర్త గోపిశెట్టి దొరబాబును కొట్టు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపోటములుసహజమనిదాడులు సంస్కృతి మంచిది కాదని హితవు పలికారు.2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పుడు ఇదే రీతిన దాడులు చేసి ఉంటే పరిస్థితిఎలాఉండేదోఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. చివరకు మూగజీవాలకు ఆహారమైన గడ్డిని కూడా తగలబెట్టడంవారి పైశాచికఆనందానికి,రాక్షస స్వభావానికి నిదర్శనమని కొట్టు విమర్శించారు. ఏది ఏమైనా ప్రజలు తీర్పే అంతిమ తీర్పు కాబట్టి శిరసావహించాల్సిందేనన్నారు. పేద ప్రజలకోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంత కష్టపడినా,వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో శ్రమపడిన, తామంతా గడపగడపకు తిరిగిన ఫలితం లేకపోయింది అన్నారు. ఉద్దేశపూర్వకంగానేగడ్డివామునుతగలబెట్టారని ఆరోపించారు. ఆరోజు సమీపంలోని కంచి కామాక్షి దేవాలయం వైపు ఉన్న సీసీ కెమెరాను ఆపివేయడం దీనికి నిదర్శనం అన్నారు. అయినప్పటికీ మరొక సీసీకెమెరాలోగడ్డివామునుతగలబెట్టినదృశ్యాలు నిక్షిప్తమయ్యాయని, పోలీసులు నిష్పక్షపాతంగా విచారించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. తాము రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అనుకున్నాం తప్పఎలాంటి దుశ్చర్యలకు ఏనాడు పాల్పడలేదు అన్నారు. జగన్నాధపురంలో గ్రామసచివాలయంశిలాఫలకాలనుధ్వంసం చేయడం

ఆగ్రామంలోని టిడిపి,జనసేన నాయకుల కండకావరానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.ఏదో ఒకరోజు తగినశాస్తిజరగకతప్పదని హెచ్చరించారు. మాధవరంలో గడ్డివాము దగ్ధమైన ఘటనలో నష్టపోయిన దొరబాబు కు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. దాడులపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున త్వరలోనే రాష్ట్రపతికి, గవర్నర్ కు, జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేస్తామని మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ వెల్లడించారు.

ఎపాస్టర్ ప్రభాకర్కు రూ.10వేల సహాయం ... మాధవరంలో గడ్డివాము దగ్ధమైన ప్రాంతానికి ఆనుకుని ఉన్న ఒకచర్చి భవనం కూడా పాక్షికంగా దెబ్బతింది. వారు కొట్టు వద్ద తమ ఆవేదన వ్యక్తం చేయగా ఆయన తక్షణమే స్పందించి ఆచర్చి పాస్టర్దంగేటి ప్రభాకర్కు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ పర్యటనలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, పార్టీ మండల ప్రెసిడెంట్ జడ్డు హరిబాబు, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్ర కుమార్, పడమర విప్పర్రు ఉపసర్పంచ్ బోనం వీరయ్య, దృశ్యకళల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మానికొండ వెంకటేశ్వరరావు, దర్శిపర్రు సొసైటీ చైర్మన్ గుండుమోగుల సాంబయ్య, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ముప్పిడి వెంకట్రామిరెడ్డి (పెద్దబ్బు), ఎంపీటీసీలు మర్లపూడి సుబ్బారావు, రెడ్డి సూరిబాబు, వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు తమ్మిశెట్టి చుక్కయ్య, పాల్గొన్నారు.

కొల్లేరు అభయారణ్యంలో అక్రమ పట్టుబడును

అక్రమార్కులు బరితెగింపు?
అడవి శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరి

కైకలూరు,మేజర్న్యూస్: రాజకీయ నాయకుల అండదండలతో కొల్లేరు అభయారణ్యం అక్రమార్కులకు అడ్డాగా మారిపోయింది. కొల్లేరును కాపాడాల్సినఅటవీశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. కొల్లేరు పై కఠినమైన ఆంక్షలు ఉన్నప్పటికీ నిబంధనలు తుంగలో తొక్కి అక్రమార్కులుబరితెగించిచేపలపట్టుబడులు కొనసాగిస్తున్నారు. కైకలూరు మండలం పందిరిపల్లి గూడెం గ్రామం పెద్దింటి అమ్మవారి గుడి దగ్గరలో సుమారుగా 50 ఎకరాల చేపల చెరువులో అక్రమ పట్టుబడులు జరుగుతున్న అటువైపు కన్నెత్తి చూడని అధికారులు మండలంలో కొల్లేరు గ్రామాల్లో వందలాది ఎకరాలలో రొయ్యలు, చేపలు సాగు యదేచ్ఛగా చేస్తూ లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా పర్యావరణం దెబ్బతినే విధంగా చెరువు గట్టుపై మేతకట్టాలు దంపు చేయటం చెరువులో ఫ్యాన్ సెట్టి లు పెట్టటం చేపల కు వ్యాధులు సోకకుండా రసాయన ఎరువులు వాడటం వలన నీరు పొల్యూట్ అయ్యేప్రమాదంఉందనిపలువురు అభిప్రాయం వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ పట్టుబడులను నిలుపుదల చేసి కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఈఎపి సెట్ ఫలితాలలో ఎస్వికెపి విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు

పెనుగొండ, మేజర్ న్యూస్: మే నెలలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ ఎపి సెట్ పరీక్షలో స్థానిక ఎస్వికెపి మరియు పివి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమర్యాంకులు సాధించారని, కళాశాలలో నిర్వహించిన ఉచిత కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో 70 శాతంపైగా విద్యార్థులు వివిధ కేటగిరిలలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ క్రో ర్సులలో ప్రవేశానికి అర్హత సాధించారని, ముగ్గురు విద్యార్థులు 10,000 లోపు, ముగ్గురు విద్యార్థులు 20,000 లోపు ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి వేంకట రామ సూర్య నారాయణ అన్నారు. అర్హత సాధించిన విద్యార్థులను పాలకవర్గ అధ్యక్షులు పితాని సూర్యనారాయణ, సెక్రటరి అండ్ కరస్పండెంట్ డా. కలిదిండి రామచంద్రరాజు, కోశాధికారి ఉద్దగిరి లవకుమార్, ఇతరపాలకవర్గసభ్యులు, ప్రిన్సిపాల్, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్ళిన పార్టీ శ్రేణులు

నర్సాపురం,మేజర్న్యూస్ : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారంచేసే కార్యక్రమానికి నర్సాపురం నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులుహాజరయ్యారు.

సుమారు 50 కార్లలో వీరంతా బయలుదేరారు. కృష్ణాజిల్లాలో నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజుజండాఊపి ప్రారంభిం చారు. కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు అభిమానులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలోకోప్పడ రవీంద్ర ఠాగూర్,కొల్లు పెద్దిరాజు,జక్కం శ్రీమన్నారాయణ, షేక్ హుస్సేన్, సంకు భాస్కర్, నాయుడు జోగి పండు, పాలూరు బాబ్జి,పెంద్ర శ్రీను, అంది రామకృష్ణ,యర్రం శెట్టి నాగేశ్వరరావు, బర్రె మురళితదితరులు పాల్గొన్నారు

నగరాభివృద్ధిలో టౌన్ ప్లానింగ్, ప్లానింగ్ సెక్రటరీల పాత్ర కీలకం

ఏలూరు,మేజర్న్యూస్: నగరపాలక సంస్థకు ఆదాయం చేకూర్చడం లో,నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో టౌన్ ప్లానింగ్ విభాగం, సచివాలయ ప్లానింగ్ సెక్రటరీల బాధ్యత ఎంతో కీలకమైందని నగరపా లక సంస్థ మేయర్
షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. బుధవారం మధ్యాహ్నం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పాత కౌన్సిల్ హాల్ లో జరిగిన సచివాలయల ప్లానింగ్ సెక్రెటరీల రివ్యూ సమావేశానికి మేయర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజల నుండి వస్తున్న అభ్యర్థనలు,ఫిర్యాదులు,నగరంలో ఉన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈరోజు సచివాలయ ప్లానింగ్ సెక్రటరీల రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగరఅభివృద్ధి,కార్పొరేషన్కు ఆదాయం చేకూరే ప్రధానవిభాగంటౌన్ప్లానింగ్ విభాగం సచివాలయాల ప్లానింగ్ సెక్రటరీలు అయినప్పటికీ వారి నుండి ఆశించిన ఆదాయం, నగరం అభివృద్ధి జరగడం లేదన్నారు. ప్రభుత్వ భూములను కాపాడడం,అక్రమ నిర్మాణాలను అరికట్టడం,లేఔట్లలో ఖాళీ స్థలాలను కాపాడడం, మంజూరైన ప్లాన్ల ప్రకారం నిర్మాణాలు సక్రమంగా జరుగుతున్నాయా లేవో చూడడం,శిధిలవస్థలో ఉన్న నిర్మాణాలను గుర్తించి ప్రమాదాలు జరగకముందే ఇంజనీరింగ్ సెక్షన్ వారికి తెలియజేసి వాటిని కూల్చివేయడం వంటి మొదలగు కీలక బాధ్యతలు ప్లానింగ్ సెక్రటరీలపై ఉందన్నారు. అయితే సంబంధిత సిబ్బంది ఫీల్డ్ లో సక్రమంగా తిరిగితే చక్కటి ఫలితం వస్తుందన్నారు.

అలా జరగకపోవడం వల్లే నగరంలో చాలా ప్రాంతాలు ఆక్రమణలకు గురి కావడం జరుగుతుందన్నారు. వీటి కారణంగా నగరం అభివృద్ధి విషయంలో వెనకబడుతుందన్నారు. ఇల్లు,బిల్డింగులు నిర్మాణంలో వచ్చే రబ్బీసు రోడ్లపై నెలలు తరబడి ఉండడం కారణంగా

రోడ్లు,వీధులు అపరిశుభ్రంగా తయారయ్యాయి అన్నారు.

నిర్మిస్తున్న నూతన బిల్డింగులు ప్లాన్లు సక్రమంగా ఉన్నాయో లేదో విధిగా తనిఖీలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్రతి నిర్మాణంలో కూడా ఇంకుడుగుంట తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణలు కారణంగా రోడ్లు విశాలంగ లేకపోవడం వలన ప్రధాన కుడళ్ళు అభివృద్ధి చేయలేకపోతున్నామని

ట్రాఫిక్ సమస్యపెరుగుతుందన్నారు. పార్కులు సుందరీకరించడంలో, ఫైర్ ఆక్సిడెంట్లను తగ్గించడంలో,స్మశానాలు అభివృద్ధి పరచడంలో, నగరం సుందరీకరించడంలో కీలక పాత్ర సచివాలయాల ప్లానింగ్ సెక్రటరీలదే అని మేయర్ నూర్జహాన్ అన్నారు. రోడ్ల పక్కన హెూర్డింగులు పెరిగిపోయాయని హెూర్డింగ్లకు తగ్గ ఆదాయం కార్పొరేషన్కు రావడం లేదన్నారు. వాటన్నిటికీ పన్నులు వసూలు చేసి కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచి నగరం అభివృద్ధికి సహకరించాలని మేయర్ నూర్జహాన్ ప్లానింగ్ సెక్రెటరీలను,టౌన్ ప్లానింగ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ,కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అదనపు కమిషనర్ జి.చంద్రయ్య, సెక్రెటరీ దివ్య కుమారి ప్రసంగించారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం,మేజర్న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రుల నందు ప్రసవాలను ప్రోత్సహించాలని, ఇందుకు వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని పీహెచ్సీల వైద్యఅధికారులతో జిల్లా కలెక్టర్ జూమ్కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రుల నందు డెలివరీలు, మలేరియా, డెంగ్యూ సీజనల్ డిసీజెస్, రక్తహీనత, పిఎంఈవైవై, ఈజెఎస్వై, మందుల నిల్వలు, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నూరు శాతం డెలివరీలు జరగాలని, తక్కువగా డెలివరీలు జరుగుతున్న ఆస్పత్రులను సమీక్షించుకుని తగిన చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్ హెచ్ఓకు సూచించారు. పేషెంట్లనుండి అభిప్రాయ సేకరణ తీసుకోవాలన్నారు. రక్తహీనతకు సంబంధించి ఐరన్ టాబ్లెట్లు, ఇంజక్షన్లు పేషంట్లు తీసుకుంటున్నారో లేదో సమాచారాన్ని తీసుకొని సమీక్షించాలన్నారు. ఆర్సిహెచ్ పోర్టల్ నందు వివరాలను అప్డేట్ చేసి చెక్ చేసుకోవాలన్నారు. పిఎంఎంఈవై దరఖాస్తుల వివరాలను అప్డేట్ చేయాలని సూచించారు. ఈజెఎస్వై లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లు ఈకేవైసీ సమస్యను పరిష్కరించాలన్నారు. జిల్లాలో మందుల నిల్వలు సమీక్షించుకుని, అవసరమైన వాటికి ఇండెంట్ పెట్టాలని తెలిపారు. జిల్లాలో ఈ సీజన్లో చిన్నారులు ఎవరు డెంగ్యూతో చనిపోరాదని,చిన్నారుల జీవితంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి మలేరియ, డెంగ్యూ వ్యాధులను అరికట్టాలన్నారు. ఎవరికైనా డెంగ్యూ వ్యాధి సోకినా తక్షణమే చికిత్స అందించాలన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ లో కూడా సమాచారాన్ని సేకరించి ఎక్కడైనా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియ, డెంగ్యూ వ్యాధులపై ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. దోమలను అరికట్టాలంటే పారిశుద్ధ్యం చేపట్టవలసిన ప్రాంతాలను గుర్తించి తెలియజేయాలన్నారు. లార్వా స్టేజి నుంచి దోమలను అరికట్టాల్సి ఉంటుందని, ఇందుకు ఫాగింగ్, ఫ్రైడే డ్రైడే యాక్టివిటీలు, ఆయిల్ బాల్స్ వేయడం, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, తదితర అంశాలపై వివరణాత్మకంగా ప్రణాళికను రూపొందించాలన్నారు. ఐఈసి యాక్టివిటీలను పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు, డి సిహెచ్ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ రావు, డిపిఎమ్ఓ డాక్టర్ సిహెచ్ ధనలక్ష్మి, పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన రజక సంఘం అధ్యక్షుడు చింతాడ శ్రీనివాస్

ఐదేళ్ల కాలంలో జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

భీమవరం,మేజర్న్యూస్: 2019 నుండి 2024 వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్ వైఫల్యం చెందాడని నవరత్నాలపై పెట్టిన దృష్టి, రాష్ట్ర అభివృద్ధిపై పెట్టలేదని తద్వారా యువత ఎంతోమంది నిరుద్యోగులుగా మిగిలిపోయారని భీమవరం పట్టణ రజక సంఘం అధ్యక్షులు చింతాడ శ్రీనివాస్ అన్నారు. ఆయన ఎమ్మెల్యేల సమక్షంలో టిడిపిలో చేరారు. ఆంధ్రలో సరైన కంపెనీ లేక చదువుకున్న యువత విదేశాలకు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్ళిపోయారని, యువత భవిత భవిష్యత్, అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని పవన్ కళ్యాణ్ ఆవేదన గుర్తించి గొప్ప తీర్పు ఇచ్చి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు వేశారని చింతాడ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు విజయవాడ మంగళవారం రాత్రి టిడిపి కార్యాలయంలో రాష్ట్ర ఎమ్మెల్యేల ఆత్మీయ సమ్మేళనంలో పాలకొల్లు టిడిపి మంత్రి నిమ్మల రామానాయుడు, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఉంగుటూరు ఎమ్మెల్యే,ధర్మరాజు, ప్రముఖ సినీ నిర్మాత బన్నీ వాసు , ఇతర జిల్లాల ఎమ్మెల్యేలు సమక్షంలో ఆర్ బి సి ప్రజా సంక్షేమం సంఘం ఉపాధ్యక్షుడు, అఖిలభారత ధోబి మహా సంఘ్ జాతీయ ఉపాధ్యక్షుడు, భీమవరం పట్టణ రజక సంఘం అధ్యక్షుడు చింతాడ శ్రీనివాస్, యువ నాయకుడు చింతాడ ప్రసన్నకుమార్ తెలుగుదేశం కండువా కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించారు.

పారిశుద్ధ్య పనులు మెరుగు కోసం 49 పుష్ కార్డులు

ఏలూరు, మేజర్ న్యూస్: నగరంలో పారిశుద్ధ్య పనులు మెరుగుపరిచే చర్యల్లో భాగంగా నూతనంగా కొనుగోలు చేసిన 49 పుష్ కార్ట్స్ వివిధ సర్కిళ్లకు అందజేయడం జరిగిందని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ నూర్జహాన్ పెదబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో 16 సర్కిలలో సుమారు 700 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు అన్నారు. డోర్కలెక్షన్స్చేసిచెత్త సేకరించడానికి ఉపయోగించే (4ఫోర్ బిన్) ట్రాలీలు చక్రాలు సరిగా పనిచేయక చాలావరకు ట్రాలీలు మరుగున పడిపోయాయి అన్నారు. వెహికల్స్ వెళ్ళని ప్రాంతాల్లో డోర్ కలెక్షన్కు ఇబ్బంది కలుగుతుందన్నారు. సమస్యను దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ నిధులు సుమారు పది లక్షల రూపాయలతో 49 కొత్త పుష్ కార్ట్స్ కొనుగోలు చేసి బుధవారం 16 సర్కిళ్ల లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అందజేయడం జరిగిందని మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో తడి చెత్త పొడి చెత్త వేరువేరు డబ్బాల్లో వేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ జి.చంద్రయ్య,ఎంహెచ్ఓడాక్టర్మాలతి,సానిటరీ ఇన్స్పెక్టర్లు,మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

ఏలూరు,మేజర్న్యూస్ : రాష్ట్ర న్యాయ సేవాదికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఏలూరు వారు సంయుక్తముగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ అధ్యక్షతన బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు బాల కార్మిక వ్యవస్థకు నిరోధం , అసంఘటిత కార్మికుల సంక్షేమము అంశాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ నేటి సమాజంలో బాల కార్మిక వ్యవస్థను సమూలముగా నిరోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,సమిష్టి కృషితో మాత్రమే చేయగలమని సూచించారు. ఎవరైనా బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తున్నట్లు పౌరుల దృష్టికి వచ్చిన సంబంధిత అధికారులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. చదువును మధ్యలో ఆపివేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించడం చేయాలని సూచించారు. ఆర్థిక స్తోమత లేని బాలబాలికలకు ప్రభుత్వము ఉచితంగా విద్య ఆహార ఏర్పాటుచేస్తున్నారు. కావున వాటిని ఉపయోగించుకుని బాలబాలికలు ఉన్నతన విద్యను అభ్యసించాలని సూచించారు. అలాగే అసంఘటిత

కార్మికులు తమ యొక్క వివరాలను ఇ-శ్రాం పోర్టల్ నందు నమోదు చేసుకోవాలని తద్వారా వివిధ సంక్షేమ పథకాలను పొందటానికి అర్హత ఉంటుందని సూచించారు. కర్మాగారాలలో సంబంధిత సిబ్బందికి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, స్త్రీలకు ప్రత్యేక సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన వారి యొక్క పిల్లలకు ప్రత్యేకతరగతులునిర్వహిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీనివాసరావు,ఎ.డి.ఇ.వెంకట అవధాని, రాధాకృష్ణ, ఏ.ఎల్.యస్, సర్వ శిక్ష అభియాన్, క్రాఫ్ట్ కోఆర్డినేటర్ ఆల్ఫ్రెడ్ జేవియర్,రవి,ప్యానల్ అడ్వకేట్ పి రత్నరాజు, కూనా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఈఎపిసెట్లో భీమవరం తిరుమల విద్యార్థుల ప్రతిభ

భీమవరం, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈఎపిసెట్ - 2024 వరీక్ష ఫలితాలలో భీమవరం తిరుమల జూనియర్ కాలేజ్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను కనవరిచారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలియచేసారు. బైపిసి విభాగంలో జి.ఎన్. కృష్ణశ్రీ - స్టేట్ 64వ ర్యాంకు,డి. ఎన్. నద్గురు శ్రీ - 217వ ర్యాంకు, డి.హాసిని ప్రియ -287వ ర్యాంకు, పి.ఆర్.ఎన్. శ్రీలక్ష్మీ - 323 వ ర్యాంకు, ఎన్.వి. నమ న్విత శ్రీ - 380వ ర్యాంకు, ఎల్.ఎన్.వెంకట సాయి - 413 వ ర్యాంకు, ఆర్. నంజీవ్ - 541 వ ర్యాంకు ఎన్. మణి శంకర్ - 847వ ర్యాంకు ఎమ్.పి.సి. విభాగంలో కె.ఎన్.టి. అనురూప్ రెడ్డి స్టేట్ 189 వ ర్యాంకు, ఎన్. మణి శంకర్ - 847వ ర్యాంకు ఎమ్.పి.సి. విభాగంలో కె.ఎన్.టి. అనురూప్ రెడ్డి స్టేట్ 189 వ ర్యాంకు,
వి.ఆర్. చరణ్ వర్మ-202వ ర్యాంకు,ఎమ్.ఎ.సాయి నాయుడు-266 వ ర్యాంకు డి. సాయి నత్య 272వ ర్యాంకు, పి. హర్ష వర్ధన్ - 390వ ర్యాంకు, బి.ఎన్. అఖిల్ రాజీవ్ - 399వ ర్యాంకు, వి.బి.కె. ప్రవీణ్ వర్మ - 441 వ ర్యాంకు, కె.జె.ఎన్.సంతోష్ బాబు-456వర్యాంకు,ఎమ్.ఎమ్.రామ్ప్రణవ్-462వ ర్యాంకు, టి.ఎన్.ఎన్. చంద్రరావు - 471వ ర్యాంకు కె.విష్ణుకౌశిక్ - 498వ ర్యాంకును

వంటి అద్భుతమైన ఫలితాలు సాధించారు. స్టేట్ ర్యాంకు 500 లోపు 17 మంది, 1000 లోపు 30 మంది, 2000 లోపు 65 మంది, 5000 లోపు 131 మంది, 10000 లోపు 223 మంది, 15000 లోపు 293 మంది, 20000 లోపు 354 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు. ఈ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను సంస్థ డైరక్టర్స్ యన్. సాయిరాజు, పి. శ్రీనివాస వర్మ మరియు జి.నతీష్బాబు అభినందిస్తూ,ఈ విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియచేసారు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

హైవే కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

మండవల్లి, మేజర్ న్యూస్: కనీస సూచిక బోర్డులు లేకుండా రోడ్లపై గుట్టలు ఉండడంతో నిండు ప్రాణం బలి అయింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం. తండ్రి లేని ఆ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న కుమారుడు బలి తీసుకున్న నిర్లక్ష్యం. పెళ్లి కాని అక్క తల్లి కి దిక్కెవరు? అనే ఆ కుటుంబం ప్రశ్నిస్తోంది. రోడ్డు విస్తరణ పనుల వల్ల రోడ్డును పడ్డ ఆ కుటుంబం..శవంతో పాటు రోడ్డుపై ధర్నాకు దిగే యోజన బాధిత కుటుంబం..మండవల్లి మండలం బైరా పట్నం గ్రామానికి చెందిన అలిగి కిరణ్ కుమార్ 25 చిన్న చిన్న కూలి పనులు చేసుకుంటూ తండ్రి లేని తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.. సోమవారం సాయంత్రం రాత్రి తొమ్మిది గంటలకు జాతీయ రహదారి 165 పై వేరే వ్యక్తితో పాటు ద్విచక్ర వాహనంపై మండవల్లి వైపు వెళు న్నాడు. ఈ క్రమంలో కొత్త రోడ్డు విశాలంగా ఉండడంతో ఎటువంటి ఇబ్బంది లేదని ముందు సాగుతున్నాడు. భైరవపట్నం చంటి రాజు రైస్ మిల్లి.. వద్ద రోలర్ దిగేందుకు రోడ్డుకు అడ్డంగా పెద్ద తారు చిప్స్ కలిసిన గుట్టలను రోడ్డు కాంట్రాక్టర్లు పోశారు.. గుట్టలకు చుట్టుపక్కల

ఎటువంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో నల్లగా ఉండే ఆ గుట్టలు చీకట్లో కనిపించకపోవడంతో వాటిని గుద్దుకొని రోడ్డుపై పడిపోయారు.. కిరణ్ కుమార్ తలకి బలమైన గాయం కావడంతో స్థానికులు కైకలూరు, ఏలూరు, విజయవాడ ఆస్పత్రులకు తరలించారు. కిరణ్ కుమార్ అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ ప్రమాదం జరిగిన రాత్రి ఆ గుట్టల వల్ల ద్విచక్ర వాహనంపై వెళుతున్న మరో దంపతులు ప్రమాదానికి గురై గాయాల పాలయ్యారు. హైవే కాంట్రాక్టర్లు మాత్రం ప్రమాదం జరిగిందని తెలుసుకుని తెల్లారిన తర్వాత గుట్ట చుట్టూ డబ్బాలు మూటలను ఏర్పాటు చేశారు. కానీ వాళ్ల నిర్లక్ష్యం వల్ల అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.. ఆ కుటుంబానికి సమాధానం ఎవరు చెపుతారు స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి - ఉమ్మడి వెంకట్రావు

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : తెలుగుదేశం జనసేన భారతీ య జనతా పార్టీ కలయికతో ఏర్పడిన కూటమి తోనే ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందు తుం దని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మడి వెంకటరావు పిలుపునిచ్చారు. నారా చంద్రబాబు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవడంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపుకు దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నరేంద్ర మోడీ మాట్లాడుతూ భారత దేశ అన్యోన్యత గురించి , ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమం కేంద్ర మంత్రి వర్యులు శ్రీనివాస్ వర్మ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ ,రౌతులపూడి మండల బీజేపీ అధ్యక్షులు ఊట శ్రీనివాస్ మరియు తదితరులు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సిఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారం వీక్షణ

- పాల్గొన్న అధికారులు, టిడిపి నాయకులు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమం త్రిగా (4వసారి) ప్రమాణ స్వీకార మహోత్సవం పురస్క రిం చుకుని నాలుగు చోట్ల లైవ్ ప్రత్యక్ష ప్రసారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పురపాలక సంఘం ఆధ్వర్య ంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి పర్యవేక్షించారు. పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి, ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి మెప్మా సిఎంఎం భ్రమరాంబ,సిఓలుశ్రీదేవి,వెంకటలక్ష్మి,పలువురు మహిళ లు, టిడిపి నాయకులు బేదంపూడి సత్తిబాబు,బొడ్డు ఉదయ్శంకర్, లాలం చినబాబు, శ్రీనివాసరెడ్డి, ఇంజనీర్ జివిఆర్, పట్టణంలో ఎన్డిఎ కూటమినాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సత్తెమ్మ తల్లి గుడి వద్ద మహాన్నదానం

పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ : పెద్దాపురం మండలం, గోరింట గ్రామంలో పచ్చిపాల వారి ఇలవేల్పు అయిన శ్రీశ్రీ సత్తెమ్మ అమ్మవారి గుడి వద్ద (మల్లాం గోరింట గ్రామాల మధ్య అప్పలమ్మదొడ్డి వద్ద వెలసియున్న) పచ్చిపాల వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10గంటల నుంచి మహాన్నదానం కార్యక్రమం నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ ఎప్పటినుండో ఆనవాయితీగా సత్తెమ్మ అమ్మవారి గుడి వద్ద పచ్చిపాల వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మహాన్నదానం నిర్వహించబడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో గోరింట, మల్లాం, గోవిందరాజుపాలెం, సుబ్బారాయుడు పేట గ్రామాలే కాకుండా పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొని అమ్మవార్కి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం స్వీకరించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కావున ఈ అన్నదానంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని, కృపకు పాత్రులు కాగలరని కోరారు.

మరిడమ్మ అమ్మవార్కి పంచామృతాభిషేకం

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు బుధవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారి జన్మ నక్షత్రం సందర్భంగా పంచామృతాభిషేకం మరియు బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకరశాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం

-మారుమూల గ్రామాల్లో తెలుగు తమ్ముళ్ల సంబరాలు

కూనవరం, మేజర్ న్యూస్ : అల్లూరు సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం పంద్రాజ్ పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధినేత గౌరవ నారా చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మరియు రంపచోడవరం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిచినటువంటి మిరియాల శిరీష దేవికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో సైతం కేకు కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూనవరం మండలం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును రాష్ట్రఅభివృద్ధి దృష్టిలో పెట్టుకొని ఈ రాష్ట్రంలో ఉన్నటువంట